# ప్రేమామయుని పరిచర్య

*Transforming the World by His Love*

March - April 2024 మార్చి - ఏప్రియల్ 2024 మాసపత్రిక సం॥ విరాళము : రూ. 200/-


"....ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును.
ఉన్నతమైన స్థలములమీద నన్ను నడవచేయును.
" హబక్కూకు 3:19.





# రెవ.డా॥ ఏ.జాషువా గారి ప్రార్థనల ద్వారా ప్రభువు చేసిన అద్భుతములు.

## మెదడుకు దగ్గరగా పుట్టిన గడ్డ అదృశ్యమైయ్యింది.



2017 వ సం॥లో తీవ్రమైన తలనొప్పి వచ్చింది. అది ఎంత తీవ్రమంటే పురుటి నొప్పులకంటే ఎక్కువ. నేను నేలమీద పడి దొర్లుతూ కేకలు వేసేదాన్ని. ఆసుపత్రికి వెళ్ళినప్పుడు డాక్టర్లు పరీక్షించి మెదడుకు సమీపములో ఒక గడ్డ వచ్చిందని ఆపరేషన్ ద్వారానే దాన్ని తొలగించాలని చెప్పారు. ఈ విధంగా మూడు ఆసుపత్రులకు వెళ్ళాను అందరూ అదేవిధంగా చెప్పారు.

జనవరి 2018 సం॥లో 'ప్రేమామయుని పరిచర్య' వారు నిర్వహించిన నూతన సంవత్సర వాగ్దాన కూడికకు వెళ్ళాను. రెవ.డా॥ ఏ. జాషువా పాస్టర్ గారు, మలాకీ 4:2 వ వచనము నుండి "అయితే నా నామమందు భయభక్తులు గలవారగు మీకు నీతి సూర్యుడు ఉదయించును, అతని రెక్కలు ఆరోగ్యము కలుగచేయును." నూతన సంవత్సర వాగ్దాన సందేశమును అందించారు. వాక్యసందేశము అయిన తరువాత వ్యక్తిగత ప్రార్థన కొరకు పాస్టరు గారిని కలిసాను, తలలో గడ్డ వుందని తీవ్రమైన తలనొప్పి వస్తుందని చెప్పి, నా కొరకు ప్రార్థన చేయ్యమని అడిగాను. పాస్టరు గారు భారముతో ప్రార్థించి "నీకు స్వస్థత కలుగుతుంది, విశ్వాసముతో వెళ్ళు" అని చెప్పారు.


ఆ దినము నుండి నాకు తలనొప్పి రాలేదు. నేను ఆరోగ్యంగా వున్నాను. ప్రభువే నన్ను కాపాడారు. తీవ్రమైన జ్వరము వచ్చినప్పటికి తలనొప్పి రావటంలేదు. దేవుడు నన్ను స్వస్థపరచి ఇప్పటికి 8 సం॥ గడచిపోయాయి, ఏ ఆపరేషన్ చేయించలేదు. నిండు ఆరోగ్యముతో ప్రభువును స్తుతించుచున్నాను.

2020 సం॥లో మరొక సారి కూడికకు హాజరై నా కుమార్తె వివాహము గురించి ప్రార్థించుకొన్నాను. నా కుమార్తెకు మంచి భర్త దొరికాడు, వారికి సంతానము కూడ కలిగింది.

ప్రభువు చేసిన మేళ్లన్నిటిని బట్టి దేవునిని స్తుతించుచున్నాను, పాస్టరు గారికి నా వందనాలు తెలియచేసికొనుచున్నాను.

– శ్రీమతి. జాయిస్. శ్రీపెరంబుదూర్.

## నా కుమారునిలో మార్పు కలిగింది.



2022 సం॥లో నా కుమారుడు కాలేజికి వెళ్ళటం మానేశాడు. ఇంటివద్దనే వుంటున్నాడు. మేమందరము ఎంతో బాధపడ్డాము. ఒక రోజు టి.వి. కార్యక్రమములో రెవ.డా॥ ఏ.జాషువా గారు ' ఏసు క్రీస్తు ఆధరణ ' అనే వాక్యము చెప్పిన తరువాత అందరికొరకు ప్రార్థించారు, అదే సమయములో నేను కూడ ఏకీభవించాను, పాస్టరు గారితో కలసి ప్రార్థించాను. ఆ మరసటి దినమే నా కుమారుడు కాలేజికి వెళ్ళటం తిరిగీ ప్రారంభించాడు. ఇప్పుడు తన చదువు ముగించుకొన్నాడు.

ఈ సాక్ష్యము పంచుకోవటానికి ఎంతో ఉత్సాహంగా ఈరోడ్ జరుగుతున్న కూడికకు హాజరైయ్యాను. దేవునికే మహిమ, పాస్టరు గారికి నా వందనములు.

– సహో.పాల్‌సెల్వన్. తిరుపూర్.

# ప్రేమామయుని పరిచర్య
## సంపాదకురాలి కలము నుండి....



సాటిలేని శక్తిగలబలమైన మన ప్రభువైన యేసుక్రీసు నామములో నాకు ప్రియమైన సహోదరి సహోదరులకం దరికి శుభాకాంక్షలు !

మన ప్రభువు ఒక్కరే రక్షింపగలదేవుడు, కాపాడగల దేవుడు ; మన దేవుడు ఒక్కడే జీవించుచున్న దేవుడు. ఆయన రాజ్యము మాత్రమే నిత్యము నిలచునది, ఎల్లప్పుడు వుండగలది, అంతము వరకు నిలచియుండేది. ఇది నమ్మినట్లయితే మీరు ఆయన రాజ్యము కొరకు హృదయపూర్వకముగా పనిచేయగలుగుతారు. ఇది ఎరిగినట్లయితే మీరు అన్ని విషయములలో జయము పొందగలరు.

"నా సముఖమున నియమించిన దేమనగా నా రాజ్యములోని సకలప్రభుత్వములయందుండు నివాసులు దానియేలు యొక్క దేవునికి భయపడుతు ఆయన సముఖమున వణుకుచుండవలెను. ఆయనేజీవము గలదేవుడు, ఆయన యుగయుగములుండువాడు, ఆయన రాజ్యము నాశనము కానేరదు. ఆయన ఆధిపత్యము తుదమట్టునకుండును, ఆయన విడిపించువాడును, రక్షించువాడునై యుండి, పరమందును భూమి మీదను సూచక క్రియలను ఆశ్చర్య కార్యములను చేయువాడు. ఆయనే సింహములనోళ్ళనుండి ఈ దానియేలును రక్షించెను. " అని వ్రాయించెను. దానియేలు 6:26-27.

నేను మీ యెదుటకు వచ్చి మీ ప్రార్థన జీవితమును దానియేలు ప్రార్థన జీవితము వలే వుండాలని కోరుతున్నాను. కాబట్టి రాబోయే ఎన్నికలగురించి ప్రార్థించండి. లోక్‌సభ మరియు పార్లమెంటు ఎన్నికలకొరకు ప్రార్థించండి. దేవుని చిత్తాను సారులైన వారు దేవుని చేత ఏర్పరచబడిన వారు మనకు పరిపాలకులుగా నియమించబడునట్లు ప్రార్థించండి. దేశము కొరకు ఏది శ్రేష్టమైనదో దాన్ని నియమించునట్లు దేవుడు మనకు అధికారము ఇచ్చియున్నారు. ఏవిధంగా ఎస్తేరు చేసిందో ఆ విధంగా మనము కూడ దేశము కొరకు శ్రేష్టమైన దానిని ఏర్పరచుకోవటానికి మనకు అధికారము ఇవ్వబడింది. దానియేలు గ్రంథములోని ప్రవచనము ప్రకారము దేవుడే మనలను పరిపాలించునట్లు, ప్రపంచానంతటిని పరిపాలించునట్లు ప్రార్థన చెయ్యండి.

గతమానము నా తండ్రిగారైన డా॥ఆనందస్థిరా గారి పుట్టిన రోజున వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసి, బహుమానములు ఇచ్చిన మీ అందరికి


### మాసపత్రిక సంవత్సర చందా గురించిన వివరములు :-

భారతదేశములో మాసపత్రిక సంవత్సర చందా రూ.200 /-,జీవిత చందా రూ.2,000/-
ఇతర దేశములో వారికి సంవత్సర చందా రూ.1,500/-, జీవిత చందా రూ. 15,000/-

4 గం॥ ప్రార్థన సహాయము కొరకు ఫోన్ నం. 94888 45627
ఉ॥ 9:30 నుండి సా॥ 7:00 వరకు ఫోన్ ద్వారా సంప్రదించుటకు ఈ నంబర్‌కు కాల్ చేయండి
తెలుగు మరియు హిందీ : 99445 36343. మలయాళం : 94889 32937.



ఈ-మెయిల్ : info@mojindia.org వెబ్‌సైట్ : www.ministryof jesus.in

అడ్రస్ : " అన్‌బరన్ ఊళియం " 40, యస్.పి.కె. రోడ్. వొరయూర్, తిరిచ్చి- 620 003

ADDRESS :- MINISTRY OF JESUS, ANBARIN OOZHIYAM, 40, SPK STREET, WORAIYUR, TRICHY-620003

కృతజ్ఞతలు తెలియచేయుచున్నాను. మరి ముఖ్యముగా మీ అందరు నా తండ్రిగారైన డా॥ఆనందస్థిరా గారి యొక్క ఆరోగ్యము కొరకు ప్రార్థించారు అది ఎంతో ప్రాముఖ్య మైనది, అందును బట్టి ఎంతో సంతోషించుచున్నాను. మా హృదయాలు మీరు చూపిన ప్రేమను బట్టి ఎంతో ఉల్లసించాయి. మీరు తిరుచ్చి పరిసర ప్రాంతములలో వున్నట్లయితే, లేదా తిరుచ్చిని దర్శించి నట్లయితే దయచేసి ప్రేమామయుని పరిచర్య ప్రార్థన సెంటర్ ను దర్శించగలరు

మీ ప్రాంతములలో కూడికలు నిర్వహించా లనుకుంటున్నట్లయితే మన ఫోన్ నంబర్ ద్వారా కూడ సంప్రదించవచ్చును. గత మాసము జరిగిన అన్ని కూడికలను ప్రభువు ఆశీర్వదించారు.

మార్తండం, తిరునళ్వెళ్ళి, చెన్నై, ఈరోడ్, కొయంబత్తుర్ తిరుచ్చి మొదలగు ప్రాంతములలో జరగబోయే కూడికలనిమిత్తం ప్రార్థించండి. అదే విధంగా మే మాసములో జరుగనున్న వెస్ట్ తాంబ్రం, నాగర్కోయిళ్ కూడికలకొరకు కూడ ప్రార్థించండి. మేము ఈ కూడికలకొరకు కొన్ని లక్షలరూపాయలు ఖర్చు చేస్తున్నాము. మీరు కూడ ముందుకు వచ్చి మీ కుటుంబము తరుపున కూడికలకు విరాళములు ఇవ్వవచ్చును. అప్పుడు ప్రభువు నిశ్చయముగా మిమ్మును ఆశీర్వదిస్తారు, మీకు రావలసిన నూరంతలదీవెనలు యిస్తారు.

దయచేసి ప్రేమామయుని పరిచర్య కొరకు, యస్.జే.సేవ్స్ ట్రస్టు కొరకు, యస్.జే.యస్.టి. ఆసుపత్రి కొరకు ప్రార్థిస్తూవుండండి.

అదేవిధంగా నా తండ్రి గారైన డా॥ ఆనందస్థిరా గారి ఆరోగ్యము అమ్మగారైన శ్రీమతి.మార్గరేట్ స్థిరా గారి ఆరోగ్యము కొరకు ప్రార్థిస్తూవుండండి.మా క్షేమము కొరకు దేవుని కాపుదలకొరకు ప్రార్థిస్తూవుండండి, ఎందుచేతనంటే మేము అనేక ప్రాంతములకు వెళ్తువుంటాము వస్తువుంటాము. మేము మీ అందరి కొరకు నిత్యము ప్రార్థిస్తూ వున్నాము. దేవుడు మిమ్మును దీవించును గాక!

**ప్రభువు సేవలో**

**డా॥ జేన్ జాషువా గారు.**

## ఈ మాసము కొరకైన దేవుని వాగ్దానములు

కీర్తనలు 31:20,21, కొలస్సీ 2:15, 1. కొరింథీ 15:57,



# నా కాళ్లను లేడికాళ్లవలె చేయును.



**వాక్యోపదేశకులు : రెవ.డా॥ ఎ.జాషువా గారు**

ప్రియమైన సహోదరి సహోదరులకందరికి, సాటిలేని మరియు మధురైన ప్రభువైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియచేసుకొనుచున్నాను. ఆయన కృపలో మనలను మరియొక మాసములోనికి ప్రవేశపెట్టిన దేవుడు మనలందరిని తన కనుపాపవలే కాపాడును గాక!

"ప్రభువైన యెహోవాయే నాకు బలము ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును. ఉన్నతమైన స్థలములమీద ఆయన నన్ను నడవచేయును." హబక్కూకు 3:19. ఈ వాగ్ధానమును బట్టి దేవుడు మిమ్ములను ఈ మాసము కూడ దీవించినడిపిస్తారు. ఈ వాగ్ధానము గురించిన 5 ప్రత్యేక ఆశీర్వాదములను మీకు తెలియచేయగోరుతున్నాను.

దేవుని వాగ్ధానములన్నియు మనజీవితములో అవును ఆమేన్ అనునట్లుగా వున్నాయి. మరియు ఆయన మాటలు ఎల్లప్పుడు మన జీవితములలో మార్పులు కలుగజేసేవిగా, ప్రభావము చూపేవిగా వుంటున్నాయి. రండి ఈ వాక్యభాగముపైన మనము ధ్యానము చేస్తాము.

## ఆయన మనలను ఉన్నత స్థలములలో నడువచేస్తారు.

ఈ సంవత్సరము ప్రభువు మిమ్ములను ఉన్నతస్థితిలోనికి తీసికొని వెళ్లి మీ జీవితములో ఉజ్జీవము కలుగచేస్తారు. తక్కువ స్థితిలో వున్న మీ పైన తన దృష్టినిలిపి ఉన్నతస్థితికి తీసికొని వెళ్తారు. అది ఒకవేళ ఆత్మీయస్థితిలోనైన కావచ్చు, కుటుంబజీవితములోనైన కావచ్చు, మీరు చేస్తున్న వ్యాపారరంగములోనైనా కావచ్చు. లేదా శరీరకముగాను, ఆత్మీయముగాను మిమ్మును వృద్ధిచేస్తారు. ఉన్నతస్థితికి తీసికొని వెళ్లటం అంటే మిమ్ములను వృద్ధిపొందించటం అనే అర్థమునిస్తుంది. ఆత్మీయ జీవితములో మీకు అధికారములను ఇచ్చి నాయకత్వమునిస్తారు. అదేవిధంగా ఈ లోకసంబంధంగా మిమ్మును ఉన్నతస్థితిలో వుంచుటకై బలమును, శక్తిని మరియు భాధ్యతను ఇస్తారు.

దేవుడు ఒకరిని ఏ విషయములోనైన వృద్ధిచేయాలను కున్నట్లయితే, ఎవ్వరు కూడ దానిని ఆపలేరు. ఒకరు ఉన్నత స్థితికి వెళ్లటం అంత సులువైన పనికాదు. ఏదైన ఒక కంపెనీ ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఎన్నో శ్రమలు శోధనలు, ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. వీటన్నింటిని అధికమించిన వారు మాత్రమే లక్ష్యాన్ని చేరుకో గలరు.

అదేవిధంగా మానసిక ఒత్తిడి, తృణీకారము, సమస్యలు మరియు ఆటంకములు అధిక మించగలిగితేనే మనము కూడ ఆత్మీయ స్థితిలో గాని, ఈ లోక సంబంధంగా గాని ఉన్నతస్థితికి రాగలము. అదేవిధంగా మనముందున్న లక్ష్యంపైన దృష్టి నిలపాలి. ఒకవేళ సమస్యలమీద ఇబ్బందులమీద మన దృష్టిమళ్ళినట్లయితే మన లక్ష్యాన్ని చేరుకోలేము. నిశ్చయముగా మన దృష్టి కేవలము మన లక్ష్యం మీదనే దృష్టిని కేంద్రీకరించి

ముందుకు వెళ్ళినట్లయితే ఆటంకాలు అన్ని ఒక సమయములో వాటికై అవే తొలగిపోతాయి. అపవాది అనారోగ్యము, మానసిక ఆందోళన కలుగచేస్తాడు. ఒకప్పుడు అపవాది యేసుక్రీస్తును కూడ సవాలు చేశాడు. ఆత్మీయజీవితములో ఉన్నత స్థితికి చేరినప్పుడు అపవాది క్రియలన్ని కూడ లయమైపోతాయి. "ప్రభువా ! నీ వలన నేను సైన్యములకు ఎదురుగా వెళ్తాను" అని దావీదు అంటున్నారు. ఎందుకంటే దేవుని కృప మరియు శక్తి దావీదుతో వున్నాయి.

దినవృత్తాంతములు 32:13 గమనించినట్లయితే "భూమి యొక్క ఉన్నతస్థలములమీదికి వాని నెక్కించెను, పొలము పంట వానికి తినిపించెను, కొండబండ నుండి తేనెను చెకుముకి రాతిబండ నుండి నూనెను అతనికి జుర్రించెదను" అని వ్రాయబడియున్నది. దావీదు దేవుని వలన ఉన్నతస్థలములను ఎక్కగలిగాడు. దావీదును ఉన్నతస్థితిలో ఉంచినట్లు దేవుడు మిమ్మును కూడ ఉన్నతస్థితిలో ఉంచాలని అనుకొంటున్నారు.

2.సమూయేలు 22:34 లో ఈ విధంగా వ్రాయబడియున్నది, "ఆయన నా కాళ్లు జింకకాళ్లవలే చేయును, ఎత్తైన స్థలములమీద నన్ను నిలుపును. " ఈ పాట ఒక రాజు గారు పాడారు. ఇదే వచనము కీర్తనలగ్రంధములో 18:33 లో మనము చూడగలము. ఈ వాక్యమును మీరు వాగ్ధానముగా తీసికొనండి, దిగులుపడకండి. దేవుడు మిమ్మును ఉన్నతస్థలములమీది కెక్కిస్తారు. ఇది నమ్మండి దేవుడు నన్ను ఈ సంవత్సరము ఉన్నతస్థలముపైకి ఎక్కించి నన్ను స్థిరపరుస్తారని నమ్మండి. అట్లు నమ్మినట్లయితే ఈ మాసమే మీకు దేవుడు అద్భుతం చేస్తారు, మీరు దాన్ని చూస్తారు. అయితే ఉన్నతస్థలములకు వెళ్ళకమునుపు మనము ఏమి చేయ్యాలి?

మొదటిగా ఆత్మీయముగా మనము ఉన్నతస్థితికి వెళ్ళాలంటే మనము ఎక్కువగా ప్రార్థించాలి. ఆత్మీయముగా ఉన్నతస్థితికి వచ్చిన తరువాత ఈ లోకసంబంధంగా ఉన్నతస్థితికి వెళ్ళటం సులువు. చాలామంది ఆత్మీయస్థితిలో ఉన్నత స్థితికి ఎదగకుండ లోకసంబంధముగా అన్ని వియాలలో ఎదగాలని తలంచుచూవుంటారు. మొదట ఆత్మీయస్థితిలో ఎదిగి నట్లయితే ఈ లోక విషయలలో వున్నతస్థితికి ఎదటం అనేది వెనువెంటనే జరుగుతుంది. దేవుడు మన ముందుంచిన ఆత్మీయస్థితిలో మరియు ఈ లోకసంబంధమైన స్థితిలో ఎదగాలి. భవిష్యత్తులో ఈ రెండింటిలో మనము ఉన్నతస్థితికి ఎక్కాలి.

## ప్రభువే మీ బలముగా వుంటారు.

" ప్రభువైన యెహోవాయే నాకు బలము. ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును. ఉన్నతమైన స్థలములమీద ఆయన నన్ను నడవచేయును. " హబక్కూకు 3:19. ఆయనే మన బలము .ఆయన బలము సాధారణమైన పనులు చేసేది కాదు. ఆయన బలము ఊహించలేని గొప్ప కార్యాలు చేయగలిగినది. అట్టి కార్యములు మరి ఎవ్వరు చెయ్యలేరు. ఆయనే మీకు బలముగా వున్నప్పుడు మీముందు ఎవ్వరు నిలువలేరు. మీముందు నిలిచే ప్రతి ఆటంకము చెల్లాచెదురై పోతుంది.

2 సమూయేలు 22:33 ఈ విషయము గ్రహించగలము. దేవుడే మనకు బలముగా వున్నప్పుడు మన ఎదుటికి వచ్చిన ప్రతి ఆటంకము లయమైపోతుంది.

కీర్తనలు 27:1లో దావీదు అంటున్నారు, నేనెవరికి భయపడుదును? అదే విధంగా కీర్తనలు 29:11లో "యెహోవా తన ప్రజలకు బలము ననుగ్రహించును" అని వ్రాయబడియున్నది. మీరు ఆయనకు కుమార్తెలు కుమారులు గా వున్నట్లయితే ఆయన మీకు బలమును ఇస్తారు. ఇంకొక బైబిల్ ప్రతిలో ఈలాగు వ్రాయబడియున్నది, ఇది వ్యక్తిగత ధైర్యము. సంసోను గాడిద దవడ ఎముకతో వెయ్యిమందిని ఎలాగు

చంపగలిగాడు ? ఈ బలము ఎక్కడ నుండి వచ్చింది. న్యాయాధిపతులు **15:16**లో “ అప్పుడు సంసోను గాడిద దవడ యెముకతో ఒక కుప్పను రెండు కుప్పలను నేను చంపియున్నాను. గాడిద దవడ యెముతో వెయ్యిమంది నరులను చంపియున్నాను అనెను.” ఈ బలము దేవుని నుండి వచ్చిందని గ్రహించుచున్నాము.

అలాగే దావీదు సింహమును మేకపిల్లను చీల్చినట్లు చీల్చగలిగాడు. అది ఎలా? 1. సమూయేలు **17:33-36** వరకు గమనిస్తే “ సౌలు - ఈ పిలిష్తీయున్ని ఎదుర్కొని వానితో పోట్లాడుటకు నీకు బలము చాలదు; నీవు బాలుడవు, వాడు బాల్యము నుండి యుద్ధాభ్యాసము చేసినవాడని దావీదుతో  అనెను. అందుకు దావీదు సౌలుతో ఇట్లనెను- మీ దాసుడనైన నేను నా తండ్రి యొక్క గొఱ్ఱెలను కాయుచుండగా సింహము ఎలుగుబంటియును వచ్చి మందలో నుండి ఒక గొఱ్ఱెపిల్లను ఎత్తికొని పోవుచుండగా నేను దానిని తరిమి చంపి దాని నోట నుండి ఆ గొఱ్ఱెపిల్లను విడిపించితిని. మీ దాసుడనైన నేను సింహమును ఎలుగు బంటిని చంపితినే, జీవముగలదేవని సైన్యములను తిరస్కరింఛిన యీ సున్నతిలేని ఫిలిష్తీయుడు వాటిలో ఒక దానివలె అగునని” చెప్పెను. ఎవ్వరు జయించలని గొల్యాతు వంటి వాడు మీకు ఎదురుగా లేచినప్పటికి దేవుడు నిన్ను బలపరచినట్లయితే మీరు వానిని సులభముగా త్రొక్కివేయగలరు. ఆయన బలపరచినప్పుడు మీకు గొప్ప బలము మరియు జయించగలసామర్థ్యము ఇవ్వబడుతుంది. దేవుడు బలపరుస్తే దేనినైన జయించగలరు. వారిని చూచినప్పుడు నీవు భయపడవు.వారు ఎంత జ్ఞానులైనప్పటికి, బలవంతులైనప్పటికి దేవుని బలము నీలోవున్నది, కనుక నీవు భయపడవు. వారు చేయగలిగిన కార్యములకంటే గొప్ప కార్యములు మీరు చెయ్యగలరు. ఎలీషా ప్రవక్తకు ఏలాగు గుఱ్ఱములు రథములు (2.రాజులగ్రంథములో **6:15-19** వరకు వ్రాయబడిన వాక్యభాగములో) లొంగిపోయాయో గమనించండి. అది కేవలము ఎలీషాలో వున్న దేవుని బలము వల్లనే. ఎలీషాకు లొంగిపోయిన వారు గ్రుడ్డి తనముతో మొత్తబడి ఏమిచెయ్యాలో తెలియని పరిస్థితిలో వున్నారు. వారిని ఆయన సమరయకు నడిపించాడు. ఇది దేవుని బలము. ఒక వేళ మీరు జీవితములో నిష్ఫలుగా వున్నారేమో, మీరు ముందున్న అభ్యంతరములను దాటిరాలేకున్నారేమో మీకు దేవుని యొక్క బలము ఎంతో అవసరమైయున్నది.

ప్రియమైన దేవుని బిడ్డ ! ఒక్క సారి ఆలోచించు, దేవుడు నిన్ను ఉన్నతస్థలమునకు ఎక్కించాలని గొప్ప ప్రణాళిక కలిగియున్నారు. చిన్న చిన్న సమస్యలను చూచి దేవుని గొప్ప ప్రణాళికలను విడిచిపెట్టవద్దు. దేవుడు మీకు బలమైయున్నట్లయితే మీరు నిశ్చయముగా అన్నింటిలో విజయము పొందగలరు. దేవుని పైనున్న నమ్మకముతో మీరు కృతార్థులుకాగలరు. ఉన్నతస్థలములనెక్కి నడువగలరు.

## ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును.

మన ప్రభువు తాను సృష్టించిన సృష్టిలో నుండి మనకు కొన్ని పాఠాలు నేర్పుతువుంటారు. “ప్రభువైన యెహోవాయే నాకు బలము. ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును. ఉన్నతమైన స్థలములమీద ఆయన నన్ను నడవచేయును.” హబక్కూకు **3:19.** ఈ వాక్యభాగములో తన కాళ్లను లేడికాళ్ల వలే చేస్తారని వ్రాయబడియున్నది.

ఒక జంతువుతో పోల్చబడినది. దీని భావమేమంటే మనకాళ్లు లేడికాళ్ల వలే కానిపక్షమున మనము ఉన్నతస్థితికి ఎక్కివెళ్ళటం అసాధ్యం. ఒక్కసారి ఈ రెండు వాక్యభాగములను చూద్దాము రండి.

" నఫ్తాలి విడువ బడిన లేడి " ఆదికాండములో 49:21

"ఆయన నా కాళ్లు జింకకాళ్లవలే చేయును, ఎత్తైన స్థలములమీద నన్ను నిలుపును." (కీర్తనలు 18:33; 2 సమూయేలు 22:24 ) ఈ రెండు వచనాలలో లేడికాళ్లు మరియు జింక కాళ్లు ఒకటేగా వున్నాయి కాని లేడికాళ్లు పెద్దదైన జంతువుకు సాదృష్యంగా వున్నది. గజెల్ ( హరిణజాతి జింక ) అన్నింటికంటే వేగంగా పరుగెత్త గలదు. ప్రభువు వీటి ద్వారా మనకు ఒక పాఠము నేర్పుతున్నారు. వీటి కాళ్ల వలన మనము కొన్ని పాఠములు నేర్చుకుందము. వీటి కాళ్ల నుండి 5 సంగతులు నేర్చుకుందాము. వీటిని గురించిన తెలుసుకున్న ఎడలమీరు కూడ ఉన్నతస్థలములకు సులభముగా ఎక్కగలరు.

**1. వీటి కాళ్లు దృడమైనవి.** ఇతర జంతువులతో పోల్చినట్లయితే లేడి కాళ్లు ఎంతో దృడమైనవి. అవి శబ్ధము చేయ్యకుండ సరియైన పట్టుకలిగి బండపైన నడువగలవు. కొండలపైకూడ చక్కగా పట్టు కలిగి నడువగలవు. వీటి వలె నీవు కూడ ఉన్నతస్థితికి ఎక్కాలనుకొన్న ఎడలమొదట నీవు సరియైన నిర్ణయము అవసరము, ఆ నిర్ణయము దృడమైనదిగా వుండాలి. తడబడే నిర్ణయాలు వుండరాదు. మీరు తీసుకొంటున్న నిర్ణయం వ్యాపారము పట్లగాని, ఉద్యోగము పట్లగాని ఆ నిర్ణయము దృడమైనదిగా వుండాలి. మీరు తీసుకొనే నిర్ణయము సరియైనది కాని ఎడలఉన్నతస్థితికి వెళ్లటం అసాధ్యము. రెండు మనస్సులు వుండరాదు. నిర్ణయం ఒక్కటే, అదికూడ దృడమైనదిగా వుండాలి.

**2. నీ గురిపైన సరియైన ధ్యాస వుండాలి.** లేడి సరియైన స్థలములోనే తన కాళ్లను వుంచుతుంది. తన నాలుగు కాళ్లు సరియైన ప్రాంతములోనే పట్టుకలిగి నిలువబడుతుంది. మీరు తీసుకొనే నిర్ణయం పైన సరియైన ధ్యాస కలిగి ప్రయాణం చేయాలి. కుడికి గాని ఎడమకు గాని తొలగకూడదు. మీ ధ్యాస ఎంతో ప్రాముఖ్యమైనది. దీనిని బట్టి మీరు ఉన్నత స్థలములకెక్కగలరు.

**3. పనిలో జాగ్రత్త కలిగి యుండటం.** లేడి చంగున ఎగురగలదు. దాని కాళ్లు చురుకైనవి. లేడి చురుకుదనమునకు సాదృష్యము. సామెతలు 6:6 వచనములో "సోమరి, చీమలయొద్దకు వెళ్లుము వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము." అని వ్రాయబడియున్నది. ఈ వాక్యముద్వారా మనము చీమలనుండి కూడ పాఠములు నేర్చుకోవాలని వాక్యము చెప్పుచున్నది. మీరు చురకైనవారిగా వుండని ఎడలఉన్నతస్థలములకు వెళ్లటం అసాధ్యము. లేడి పిల్ల వలే చురుకుగా వుండని ఎడలఉన్నతస్థలములకు వెళ్లటం సాధ్యము కాదు. మీ జీవితాన్ని పరీక్షించుకొనండి, మీలో సోమరి తనము వున్నదేమో ? "సోమరి తనము గాఢనిద్ర కలుగచేయును. సోమరి వాడు పస్తు పడియుండును." సామెతలు 19:15. మీరు ప్రతి ఆదివారము దేవుని మందిరమునకు ఉల్లాసముగా వెళ్లాలి, దేవుడు ఇచ్చిన తలాంతులను ఉపయోగించాలి. యెషయా 35:6 "కుంటివాడు, దుప్పివలేగంతులు వేయును" అని వ్రాయబడియున్నది.

**4. త్వరిత గతిన పనిచేయాలి.** జింక ఎంతో వేగముగా పరుగెత్తుతుంది. కొన్ని జంతువులు చాలా నిదానముగా వెళ్తాయి. కానీ జింక తన ప్రాణమును కాపాడుకొనుటకు ఎంతోవేగంగా పరుగెత్తుతుంది. వేరే ఏ జంతువు కూడ దానిని పట్టుకోవటం అసాధ్యం. మీరు కూడ ఉన్నత స్థితికి వెళ్లుటకు ఈ లక్షణము ఎంతో అవసరము. మనకు ఇవ్వబడిన పనిని ఆరోజే పూర్తిచేయాలి. ఉదాహరణకు టీచర్ పని చేస్తున్నవారు, హెడ్‌మాస్టర్ / హెడ్‌మిస్ట్రెస్ కావాలనుకొనే వారు, ఏరోజు పని ఆ రోజే ముగించాలి. అదే విధంగా చురుకుగా పని చేయగలవారు మాత్రమే ఉన్నతస్థితికి వెళ్తారు.

**5. ధైర్యముగా ముందుకు వెళ్లగలగాలి.** ఏ జంతువు నడువలేని స్థలములో కూడ జింక ధైర్యముగా నడువగలదు. కొండ ప్రాంతములు జింకలకు దుప్పులకు లేళ్ళకు నివాసస్థలములు. మీరు కూడ ధైర్యముగా ముందుకు వెళ్ళగలిగితే ఈ మానవే ఉన్నతస్థలముమీదికెక్కగలరు. అప్పుడు దేవుడు మీద్వారా ఏవ్వరు చేయ్యలేని గొప్ప కార్యములు చేయించగలరు. మీకు కావలసిన బలము ఆయనే ఇస్తారు. ఈ ఉపదేశమును మంచి పాఠముగా స్వీకరించండి. పైన చెప్పబడిన 5 అంశములను మీరు పాటించగలిగతే నిశ్చయముగా దేవుడు ఉన్నతస్థలములమీదికి మిమ్ములను ఎక్కిస్తారు, నడిపిస్తారు.

1. దృడమైన నిర్ణయము తీసికోవాలి. నీ పాదములు తొట్రిల్లకుండ
2. మీ గురిపైన ధ్యాస కలిగి యుండాలి. ధ్యాస ఎంతో ప్రాముఖ్యమైనది.
3. ఆత్మీయస్థితిలో కాని, ఈ లోక విషయములలో కాని.సోమరితనమువుండరాదు.
4. చురుకు తనము కలిగి యుండాలి. ఏరోజు పని ఆరోజే ముగించాలి.
5. అప్పుడు దేవుడు ఎవ్వరు చేయలేని కార్యములను మీద్వారా చేయిస్తారు.

ప్రియమైన సహోదరుడ, సహోదరి, ఈ వర్తమానము చదువుచున్న మీరు మీజీవితములను ఈ రోజే సంపూర్తిగా దేవునికి సమర్పించుకొనండి. జింకను గురించి చెప్పబడిన 5 లక్షణములు కలిగి జీవించండి. అప్పుడే మీకు దేవుని బలము ఇవ్వబడుతుంది. మీకు అన్ని విషయములలో విజయము కలుగుతుంది. ఆత్మీయ జీవితములో మరియు ఈ లోకజీవితములో కూడ విజయము కలిగి ఉన్నతస్థితిలో జీవిస్తారు. అట్లు చేసి దేవుని ఆశీర్వాదములు పొందగలరు.




TELUGU WHATSAPP NO.
+91 91770 87860

## OUR TV PROGRAMS

**TAMIL**

நம்பிக்கை TELEVISION

Thursday, Friday, Saturday, Sunday

08.30 - 09.00 p.m

**TELUGU**

ARADANA TV

Wednesday, Thursday Friday

07.00 - 7.30 p.m

**MALAYALAM**

HARVEST tv

Saturday 7.30 - 8.00 p.m

## విడుదలఆశీర్వాద కూడిక

**ప్రతి ఆదివారము**

**సమయం: ఉ|| 9:30-11:30 వరకు**

అభిషేక ఆరాధన పాటలు.

అద్భుతమైన వాక్య సందేశం ఉత్తేజపరచే ప్రార్థన

కులమత వర్గ జాతి బేధము లేదు, ఎవ్వరైన పాల్గొన వచ్చును.

అందరిని ప్రేమతోఆహ్వానించుచున్నాము.



**డా|| ఆనంద స్థిరా గారు మరియు**
**వారి కుటుంబము**

స్థలము: DELIVERANCE CHURCH

Ministry of Jesus Prayer Centre, 10th cross Street West Extension, Thillai Nagar, Trichy 18

సరికొత్త కార్యక్రమాలు



## ' డైలి మెరకల్ '

ప్రతిరోజు ఉదయం 5 గం||

Ministry of Jesus

ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి ప్రేమామయుని పరిచర్య ' డైలి మెరకల్ ' కార్యక్రమాన్ని చూడవచ్చును.

“ దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును.” ( 2.కొరింధీ 9:7 )

**ప్రేమామయుని పరిచర్యకు సులభముగా కానుకలు పంపే విధానములు**

మనిఆర్డర్ / చెక్ / డిమాండ్ డ్రాఫ్ట్ / ఆన్‌లైన డొనేషన్ (వెబ్ సైట్ )

బ్యాంక్ అకౌంటు

క్యూఆర్ కోడ్ / యుపిఐ / గుగుల్‌పే / పేటియం / ఫోన్‌పే.

మీరు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ కానుకలు పంపవచ్చును,
మరియు డబ్బు పంపే ఆప్‌లద్వారా 9500487061

## For Bank Details



**MINISTRY OF JESUS**
**A/c no. 10848474869**
**IFS Code : SBIN 0000930**
( STATE BANK OF INDIA, CANTONMENT, TRICHY MAIN BRANCH )

కానుకలు పంపిన తరువాత దయచేసి ఆ యొక్క వివరములు వాట్స్‌ప్
నం. 95004 87061 కు పంపండి. మీరు వ్యక్తిగతంగా మమ్ములను
కూడుకలలో కలసికొని మీ కానుకలను నేరుగా మాకే ఇవ్వవచ్చును.
దేవుని రాజ్యము కొరకు ఉదారంగా మీ కానుకలు,
దశమ భాగములు మ్రొక్కుబడి కానుకలు, కృతజ్ఞతార్పణలు,
‘ ప్రేమామయుని పరిచర్య ’ కు పంపండి.

ప్రేమామయుని పరిచర్య చిరునామా :-
MINISTRY OF JESUS ,
10 th CROSS STREET, WEST EXTENSION, THILLAI NAGAR, TRICHY 620018. Tamil Nadu



# యస్.జే.సేవ్స్ ట్రస్టు ధర్మకార్యములు

## పేదలసంక్షేమము కొరకు మరియు దిక్కులేని వారి సంక్షేమము కొరకు

- " ఆశించిన దానిని ఆకలిగొనిన వానికిచ్చి శ్రమపడినవానిని తృప్తిపరచిన యెడలచీకటిలో నీ వెలుగు ప్రకాశించును, అంధకారము నీకు మధ్యాహ్నమువలె నుండును." యెషయ 58:10
- " ... ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి " 1. థెస్సలో 5:15.
- " సహోదరులారా ! మీరైతే మేలు చేయుటలో విసుకవద్దు " 2. థెస్సలో 3:13.

ఫిబ్రవరి నెలలో యస్.జే.ట్రస్టు ద్వారా సేళం జిల్లాలో వున్న అగ్రహారం గ్రామములో మనము ఏర్పాటుచేసిన ట్యూషన్ సెంట్‌కు వస్తున్న 100 మంది విద్యార్థులకు మంచి ఆహారమను, మందులను, పౌష్టికాహారమును పరీక్షలకు కావలసిన స్టేషనరీ వస్తువులను, పంపిణీ చేయడం జరిగింది.

మార్చి నెలలో యస్.జే.ట్రస్టు ద్వారా సేళం జిల్లాలో వున్న శక్తినగర్, ఇరిక్కాడు, పతంగళ్‌మీడు, మరియు కరుమాపురం ప్రాంతములలో మనము ఏర్పాటుచేసిన ట్యూషన్ సెంట్‌కు వస్తున్న 200 మంది విద్యార్థులకు మంచి ఆహారమను, మందులను, పౌష్టికాహారమును, పరీక్షలకు కావలసిన స్టేషనరీ వస్తువులను, పంపిణీ చేయడం జరిగింది. పిల్లలకు పంపిణీ చేసిన వస్తువులవివరాలు.

మందులు, పౌష్టిక పదార్థములు :- విటమిన్ టానిక్, దగ్గు మందు, ప్రొటీన్ పౌడర్,

పరీక్షలకు అవసరమైన వస్తువులు :- పరీక్ష వ్రాసే అట్టలు, (writing pads) 2 దస్తా కాగితములు, పెన్‌లు, పెన్సిల్లు, ఇరేజర్లు, జామెంటరీ బాక్సులు, స్కేల్స్, మరియు నోటు పుస్తకాలు.

నిత్యావసర వుస్తువులు :- స్నానానికి ఉపయోగించే సబ్బులు, పేస్టు, బ్రష్, కొబ్బరి నూనె. మొదలగునవి.

ప్రత్యేకంగా తయారు చేసిన చికెన్ బిర్యాని, స్వీట్స్, స్నాక్స్, విద్యార్థులందరికి పంచిపెట్టటం జరిగింది. పిల్లలందరు ఎంతో సంతోషంగా డా॥ఆనందస్థిరా గారికి కృతజ్ఞతలు చెప్పివెళ్ళిపోయారు.

ఇట్టి సేవా పరిచర్య కొనసాగించటానికి సంతోషముగా సహాయపడుతున్న ప్రియమైన పాలిభాగస్తులందరని దేవుడు దీవించును గాక ! మీరందరు ప్రతినెలఈలాగు చేయుటకు సహాయపడగలరు.




S.J.SAVES TRUST
Trichy- South India
Charity Works










S.J.SAVES TRUST


S.J.SAVES TRUST



# ప్రేమామయుని పరిచర్య వ్యవస్థాపకులు డా॥ ఆనందస్థిరా గారి జన్మదిన వేడుకల సంబరాలను గురించిన నివేదిక

“ సహోదరులందరు మీకు వందనములు చెప్పుచున్నారు. పవిత్రమైన ముద్దుపెట్టుకొని మీరు ఒకరికి ఒకరు వందనములు చేసికొనుడి.” 1.కొరింథీ 16:20.

ప్రియమైన సహోదరి సహోదరులారా ! ప్రభువైన యేసుక్రీస్తు మహిమగలనామములో మీ అందరికి ప్రేమపూర్వక శుభాకాంక్షలు తెలియచేసికొనుచున్నాను. మార్చినెల 9 వ తేదీ ప్రేమామయుని పరిచర్య వ్యవస్థాపకులు డా॥ ఆనందస్థిరా గారి జన్మదినమును పురస్కరించుకొని, జరిగిన వేడుకలకు హాజరై, ఘనంగా ఆచరించటానికి తిరుచ్చికి విచ్చేసిన వారందరికి మా కుటుంబము తరుపున కృతజ్ఞతలు తెలియచేసికొనుచున్నాను.

ఆ రోజు మీ అందరికి ఇంటివద్ద ముఖ్యమైన పనులు వుండవచ్చును, వాటన్నింటిని ప్రక్కన వుంచి మీరే వ్యక్తిగతంగా అయ్యగారిని కలువటానికి వచ్చినందుకు మాకెంతో సంతోషము కలుగచేసింది. మరిముఖ్యముగా అయ్యగారి ఆరోగ్యము కొరకు ధీర్ఘాయుస్సుకొరకు, పరిచర్యలో ముందుకు కొనసాగుటకొరకు ప్రార్థించినందుకు మీ అందరికి ప్రత్యేక వందనములు తెలియచేయుచున్నాము.


డా॥ ఆనందస్థిరా గారి జన్మదిన కార్యక్రమము మొదట స్తుతి ఆరాధనతో ప్రారంభమైనది. తరువాత యస్.జే.యస్.టి. హాస్పిటల్ కార్యనిర్వాహక వర్గము ద్వారా, మరియు ప్రేమామయుని పరిచర్య కార్యనిర్వాహక వర్గముద్వారా చక్కని కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. అవి ఎంతో సంతోషాన్ని కలుగజేశాయి. ఆ తరువాత హృదయాన్ని కరిగించే దైవవర్తమానము అందించబడింది.

ప్రత్యేకమైన పాటలు పాడి, ప్రార్థనలు చేశారు. అందరి హృదయాలు కదిలించబడ్డాయి. కూడిక అనంతరము అందరికి ప్రత్యేకమైన భోజనము అందించబడింది.

దేవుని అపారమైన కృపవల్ల మన ఈ పరిచర్య ఎంతో వేగంగా వృద్ధిచెందుచున్నది అని చెప్పుటకు సంతోషిస్తున్నాము. దీనికంతటికి కారణము దేవుని కృప, ఆయన చేసిన వాగ్ధానము మరియు మీ అందరి ప్రార్థనలు, మరియు మీ అందరి సహాయసహకారములు. ఇందును బట్టి మేమందరము దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము.

“ మన ప్రభువైన యేసుక్రీస్తు శాశ్వతమైన కృపతో ప్రేమించు వారందరికి కృపకలుగును గాక! ” ఎఫెసీ 6:24. శాశ్వతమైన ప్రేమతో ప్రేమించుచున్న మీ అందరికి శుభాకాంక్షలు తెలియచేసికొనుచున్నాము. మీ ప్రార్థన విన్నపములను పంపండి, మీ కొరకు ప్రార్థిస్తూవుంటాము. ప్రభువు గొప్ప కార్యములు చేస్తారు. పరిచర్య విజయానికి కారణం మీ అందరి ప్రార్థనలే...

# డా॥ ఆనంద స్థిరా గారి జన్మదిన వేడుకలు























# స్తుతి నివేదిక

## ప్రభువు ఆత్మహత్య తలంపులను తీసివేసి నూతన జీవితమును ఇచ్చారు.



నా పేరు సామ్యేల్ అన్బుదాస్, 2005 సం।। లో నాకు నష్టము కలిగినందు వల్ల నా జీవితమును ముగించుకోవాలని తలంచాను. నేను మానసికంగా ఎంతో వేధనలో వున్నాను. ఇట్టి సమయములో డా।। ఆనందస్థిరా అయ్యగారి కూడికలు కోలార్ గోల్డ్ ఫీల్డ్ లోజరిగాయి. నేను కూడికలకు హాజరైయ్యాను, అయ్యగారి ప్రార్థన తరువాత నేను జీవించటానికి ప్రభువు బలమిస్తారనే నమ్మకముతో కూడికలకు హాజరైయ్యాను. అయితే నేను కూడికలో ఒక మూలలో కూర్చున్నాను.

ప్రార్థన సమయములో అయ్యగారు నా పేరు పెట్టి పిలచి ' ప్రభువు నిన్ను ప్రేమిస్తున్నారు ' అని చెప్పగనే నాకున్న దు:ఖము బాధ అంత తొలగిపోయింది. వెంటనే సమాధానము వచ్చింది. ఆ తరువాత కొన్ని రోజులకు అప్పులలో నుండి బయటపడ్డాను. నాకు కువైట్ దేశములో ఉద్యోగము వచ్చింది, అక్కడికి వెళ్ళిపోయాను. కీర్తనలు 106: 2 లో వ్రాయబడిన ప్రకారము ఆయన పరాక్రమ కార్యములను ఎవరు వర్ణించగలడు? ప్రభువు చేసిన కార్యములను అనేక అరబ్బులతో పంచుకొన్నాను. ప్రభువును స్తుతించుచున్నాను. అయ్యగారికి నా వందనములు.

– సహో. సామ్యేల్ అన్బుదాస్

## ప్రభువు, నా మ్రొక్కుబడి ప్రార్థనను ఆలకించారు.



నాకున్న భూమిని అమ్మటానికి అనేక అభ్యంతరములు వచ్చాయి, ఆ భూమిని అమ్మలేక పోయాను. చివరికి 2023 సం।। తిరుచ్చిలో జరిగిన వ్యక్తిగత ప్రార్థనలకు హాజరైయ్యాను. నా రెండు ప్రార్థన విన్నపములు ఒక పేపర్లో వ్రాసి డా।। ఆనందస్థిరా అయ్యగారికి ఇచ్చి ప్రార్థన చేయించుకొన్నాను. అయ్యగారు ఎంతో భారముగా నా సమస్యలకొరకు ప్రార్థించారు. ప్రార్థన తరువాత అయ్యగారు, 'దేవునికి మ్రొక్కుబడి ప్రార్థన చేసుకోమని' చెప్పారు. అయ్యగారు చెప్పినట్లు మ్రొక్కుబడి ప్రార్థన చేసుకొన్నాను. ఆ తరువాత కొద్దిదినాలకే మంచి వెలకు నా భూమిని అమ్మటం జరిగింది. నేను మినిస్ట్రి ఆఫ్ జీజస్‌కు నా మ్రొక్కుబడి కానుక పంపుచున్నాను.

ఇంకొక స్థలము విషయములో నా బంధువు నాకు రావలసినది నాకు ఇవ్వటానికి నిరాకరించారు. అయితే వేరొక వ్యక్తి ఆ స్థలమును కొని అద్భుతముగా మాకు అమ్మటం జరిగింది. నా కుమారునికి అన్ని సబ్జెక్టులలో నూటికి నూరు శాతము వచ్చేలాగ ఆశీర్వదించారు. దేవునికే మహిమ. అయ్యగారికి నా వందనములు.

– శ్రీమతి. భాగ్యలక్ష్మి. లాల్‌గుడి.

## అద్భుతకరమైన స్వస్థత.



నా భార్య అనుకోని విధంగా అనారోగ్యము పాలై, అపాయకరమైన స్థితిలోనికి వెళ్ళింది. వెంటనే ఫోన్ ద్వారా ప్రేమామయుని పరిచర్య, ప్రార్థన సెంటర్‌కు తెలియచేసి ప్రార్థించమని కోరాను.వారు వెంటనే స్పందించి భారముతో ప్రార్థించారు. ఆ తరువాత ఆమె బాగయ్యారు. ఇప్పుడు బాగున్నారు. ప్రభువు అద్భుతకరంగా చేసిన స్వస్థతను బట్టి దేవునికే మహిమ చెల్లించుకొనుచున్నాను.

– సహో. పాల్‌రాజ్. కరుంగల్.


## ఆదాయము కొరకు మార్గము తెరువబడింది.



కరోనా కాలములో మా కంపెనీ మూసివేయటం జరిగింది. 3 సం॥ గడిచిపోయినప్పటికి దానిని రిపేర్ చేయించి మళ్లి ప్రారంభించటానికి వీలుపడలేదు. నేనైతే పార్ట్టైమ్ పరిచర్యలో వున్నాను. కొన్ని దినములక్రితము ‘ ప్రేమామయుని పరిచర్య ’ కు ఫోన్ చేసి ప్రార్థించమని కోరాను. వారు ప్రార్థించారు. ప్రభువు అద్భుతం చేశారు. కంపెనీ మరమ్మత్తులకు చేయించుకోవటానికి మరియు పున:ప్రారంభానికి సహాయము చేశారు. ఇప్పుడు కంపెనీ మళ్ళీ ప్రారంభము కావటం వల్ల దాని వల్ల నాకు ఆదాయము వస్తుంది. ఎంతో సంతోషంగా వున్నాను. అదే విధంగా డిశంబర్ నెలలో నాకు వివాహం కూడ జరిగింది. దేవునికే మహిమ, అయ్యగారికి నా వందనములు.

– సహో. ఫిలిప్ పొన్నుస్వామి.

## గర్భఫలమునిచ్చి, ప్రభువు నన్ను ఆశీర్వదించారు.



వివాహమై 5 సం॥ గడచిపోయినా నాకు సంతానము కలుగలేదు. అనేక వైద్య పరీక్షలు చేయించుకొన్నాను. కానీ ప్రయోజనము లేదు. కుటుంబమంత బాధపడ్డారు. నేను ‘ప్రేమామయుని పరిచర్య’ టి.వి. కార్యక్రమాలు క్రమం తప్పకుండ చూస్తాను. కొంత కాలము క్రితము, డా॥ ఆనందస్థిరా అయ్యగారు వెళ్ళూర్‌లో కూడికలు నిర్వహించారు. కూడికలకు వెళ్ళి ప్రార్థన సమయములో వ్యక్తిగతంగా కలిసి నా గర్భఫలం కొరకు ప్రార్థించమని కోరాను. అయ్యగారు నా కొరకు ప్రార్థించారు. ఆ తరువాతి సంవత్సరమే నాకు సంతానము కలిగింది. ఇందును బట్టి దేవున్ని స్తుతించుచున్నాను.

– శ్రీమతి. జాయ్ మేరి. కాట్‌పాడి.

**MALAYALAM WHATSAPP NO.**
**+ 91 94889 32937**

# చర్మవ్యాధి వెళ్ళిపోయింది.



చర్మవ్యాధితో 2 సం॥లు బాధపడ్డాను. ప్రేమామయుని పరిచర్యకు ఉత్తరము వ్రాసి ప్రార్థించమని కోరాను, డా॥ ఆనందస్థిర అయ్యగారు ప్రార్థించారు, ప్రభువు ప్రార్థనాలకించి నాకు పూర్తి స్వస్థత నిచ్చారు. అద్భుతమైన స్వస్థత నిచ్చిన దేవునికి మహిమ కలుగును గాక.! ప్రేమామయుని పరిచర్య వారికి నా వందనములు తెలియచేసికొనుచున్నాను.

– సహోదరుడు రాజన్.

# మూర్ఛరోగము నుండి విడుదల.

నా ఇద్దరు పిల్లలు రాత్రి నిద్రపోయే సమయములో మూర్ఛవ్యాధి చేత బాధపడుతున్నారు. ఇట్టి సమయములో నేను నాగర్‌కోయిల్‌లో జరిగిన కూడికలకు నేను హాజరైయ్యాను. డా॥ఆనందస్థిరా అయ్యగారికి ఈ విషయము చెప్పి ఇద్దరి పిల్లలకొరకు ప్రార్థించమని అడిగాను. అయ్యగారు ఎంతో భారంగా ప్రార్థించి నన్ను పంపివేశారు. తరువాత నేను ఇంటికి వచ్చాను. ఆ రోజునుండి నా ఇద్దరు పిల్లలకు మూర్ఛరోగము రాలేదు. చక్కగా నిద్రపోతున్నారు. అంతమాత్రమే కాదు మా కుటుంబములో వున్న అనేక సమస్యలనుండి కూడ ప్రభువు విడుదలనిచ్చారు. ప్రభువైన యేసు క్రీస్తుకే మహిమ కలుగును గాక!

– శ్రీమతి. గౌరీశంకర్. నాగర్‌కోయిళ్.

# నా కుమారున్ని రక్షించారు.

నా కుమారుడు తప్పిపోయాడు, చక్కగా చదవటం లేదు. నాగర్‌కోయిళ్ లో జరిగే ప్రతి కూడికకు నేను హాజరౌతాను వాడికొరకు కన్నీటితో ప్రార్థిస్తూవున్నాను. ఈ విషయము ప్రార్థనవిన్నపములలో వ్రాసి ప్రార్థించమని అయ్యగారిని కోరాను. నీ కుమారున్ని దేవుడు దర్శిస్తారు , దిగులుపడకు అని అయ్యగారు అన్నారు. ఆ తరువాత నా కుమారుని ప్రవర్తనలో ఎంతో మార్పువచ్చింది. ప్రభువు నా కుమారున్ని తన కుమారునిగా మార్చుకొన్నారు. వాడికి జ్ఞానమిచ్చారు, వివేకమునిచ్చారు. నా కుమారుడు బి.యీ. పూర్తిచేశాడు. అయ్యగారికి వందనములు దేవునికే మహిమ.

– శ్రీమతి. మేరీలత. నాగర్‌కోయిళ్.


**' ప్రేమామయుని పరిచర్య ' సోషల్ మీడియా వివరములు :**
**Social Media Details of the Ministry of Jesus**

**facebook**
Ministry of Jesus
My Deliverance Church
Ananda Stira
Margret Stira
Rev.Dr.A Joshua
Jane Joshua
Jonathanmosesstira

**Youtube**
Ministry of Jesus
My Deliverance Church
Dr Jane Joshua

**Twitter**
Ministry of Jesus
drjane15
My Deliverance Church
Jonathanstira

**Instagram**
ministryofjesus.in
dr.janejosh
mydeliverancechurch
Jonathanmosesstira

info@mojindia.org
www.ministryofjesus.in
www.mydeliverance.church
www.sjsavestrust.in

# నా భర్తకు ప్రమోషన్ వచ్చింది.



నా భర్తగారు కార్పరేషన్‌లో పనిచేస్తారు. ఆయన లావుగా వున్నందు వల్ల కష్టపడి పనిచేయలేరు. తరువాత ఆయనకు బలహీనముగా వుండటంనుబట్టి కూడ పనిచేయలేకపోతున్నారు. అందువల్ల ఆయనకు ప్రమోషన్ కూడ రాలేదు. ఇందును బట్టి అక్టోబర్ నెలలో నేను ప్రేమామయుని పరిచర్య ప్రార్థన సెంటర్‌కు వెళ్ళి నా భర్తకొరకు ప్రార్థించమని కోరాను. అయ్యగారు నా కొరకుప్రార్థించారు. ప్రార్థన విన్న ప్రభువు అద్భుతకరంగా ప్రమోషన్‌ను ఇచ్చారు. నా భర్తకు వున్న బలహీనతను కూడ తీసివేశారు, మా కన్నీటిని తుడిచారు.

–శ్రీమతి. భానుమతి. తిరుచ్చి.

# బిడ్డ క్షేమముగా పుట్టింది.



నా కోడలు గర్భవతి అయ్యింది, మూడవనెలలో ఎంతో ఇబ్బంది పడింది. ఇట్టి సమయములో నాగర్‌కోయిళ్‌లో జరుగుతున్న ప్రేమామయుని పరిచర్య కూడికకు హాజరైయ్యాను. అమ్మగారు శ్రీమతి .మార్గరేట్ స్థిరా గారిని కలిసి నా కోడలు కొరకు ప్రార్థంచమని కోరాను. ఎట్టి సమస్యలేకుండ క్షేమకరమైన ప్రసవము జరగాలని, అలాగే ఇప్పుడున్న సమస్య కూడ తొలగిపోవాలని భారముగా ప్రార్థించారు.అమ్మగారు ప్రార్థించిన ప్రకారము నా కోడలు డెలివరీ సమయములో ఎటువంటి సమస్య రాలేదు, ప్రసవము క్షేమముగా జరిగింది. చక్కటి అందమైన బిడ్డపుట్టింది, తల్లి బిడ్డ ఇద్దరు క్షేమముగా వున్నారు. మా కొరకు ప్రార్థించిన అమ్మగారు శ్రీమతి.మార్గరేట్ స్థిరా గారికి మా వందనములు , దేవునికి కృతజ్ఞతా స్తుతులు తెలియచేసికొనుచున్నాము.

– శ్రీమతి. విజిల.నాగర్‌కోయిళ్

# రెండు గడ్డలు అదృష్యమైపోయాయి.

నేను నాగర్‌కోయిళ్‌లో ప్రేమామయుని పరిచర్య వారు కూడికలు ఏర్పాటు చేసినప్పుడంత క్రమము తప్పకుండ హాజరౌతూవుంటాను. ఇలాగు చేయటంను బట్టి ప్రభువు నా జీవితములో ఎన్నో అద్భుతాలు ఆశ్చర్యకార్యాలు చేశారు, అవి ఇన్ని అన్ని చెప్పలేము. మాటలతో చెప్పలేనన్ని కార్యాలు చేశారు. నా మెడపైన రెండు గడ్డలు వుండేవి. ప్రార్థన విన్నపాలుగా వ్రాసి నా గడ్డలు తొగిపోయే లాగున ప్రార్థించమని కోరాను. కూడిక అనంతరము ప్రార్థన సమయములో డా॥ఆనందస్థిరా అయ్యగారిని కలిసి ప్రార్థించమని కోరాను. అయ్యగారు ప్రార్థించారు, ప్రభువు పూర్తిగా గడ్డలు తొలగించారు. దేవునికే మహిమ. నా కొరకు ప్రార్థించిన అయ్యగారి కుటుంబానికి వందనములు.

– శ్రీమతి. అర్భుతం. కొన్నకాడు.

# అద్భుతకరమైన స్వస్థత.



నా దవడ భాగము వణుకుతూ వుండేది. నాగర్‌కోయిళ్ కూడికలకు క్రమము తప్పకుండ హాజరౌతూవుంటాను. ప్రార్థన సమయములో నా ఈ సమస్యను అమ్మగారు శ్రీమతి. మార్గరేట్ స్థిరా గారికి చెప్పి ప్రార్థించమని కోరాను. అమ్మగారు భారంగా ప్రార్థించారు, ఆరోజునుండి నా దవడ సమస్య తొలగిపోయి అద్భుతకరంగా స్వస్థత కలిగింది.

అలాగే నా భర్తగారి శరీరములో షుగర్ వ్యాధి, థైరాయిడ్, ఛాతిలో నొప్పి మరియు మోకాళ్ల నొప్పులు వుండేవి. కూడికలకు వెళ్తుండగా ప్రభువు అద్భుతకరంగా అన్నింటి నుండి స్వస్థపరిచారు. మమ్మును బాగుచేసిన ప్రభువునకు కోట్లకొలది స్తుతులు తెలియచేస్తున్నాము, మా కొరకు ప్రార్థించిన అయ్యగారు అమ్మగారికి మా వందనములు తెలియచేసికొనుచున్నాము.

– శ్రీమతి. మరియమ్మి. తరునల్‌వెళ్ళి.

# ఆపరేషన్ అవసరము లేకుండ ప్రభువు స్వస్థతనిచ్చారు.



పార్శ్వపు తలనొప్పి ( సైనస్ ) వల్ల ఎంతో కాలము భాధపడ్డాను. నన్ను పరీక్షించిన డాక్టర్లు ఆపరేషన్ చేయ్యాలని చెప్పారు. తీవ్రమైన ఆంధోళనతో తిరుచ్చిలో నిర్వహించబడుతున్న కూడికకు హాజరైయ్యాను. అమ్మగారు శ్రీమతి. మార్గరేట్ స్థిరా గారికి, అయ్యగారు డా॥ ఆనంద స్థిరా గారికి నమస్యను చెప్పుకొని ప్రార్థించమని కోరాను. ఇద్దరు నా కొరకు ఎంతో భారంగా ప్రార్థించి ప్రభువు నిన్ను స్వస్థపరుస్తారు అని చెప్పి ఇంటికి పంపివేశారు. ఆపరేషన్ అవసరములేకుండ ప్రభువు నన్ను స్వస్థపరిచారు. ఆ ప్రభువుకు నిండు హృదయముతో స్తుతులు చెల్లించుకొనుచున్నాను.

– శ్రీమతి. శైల, తిరుదైయ్యూర్.

**ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి తెలుగు భాషలో ప్రార్థన చేయించుకొనుట కొరకు ఈ నంబరకు ఫోన్ ద్వారా సంప్రదించండి. 99445 36343**

**మరియు వాట్సప్ నం. 9177087860 కు మీ సమస్యను వాట్సప్ చెయ్యండి.**






# యస్.జే.సేవ్స్ ట్రస్టు ధర్మకార్యములు

## పేదలసంక్షేమము కొరకు మరియు దిక్కులేని వారి సంక్షేమము కొరకు

"దరిద్రులు మొఱ్ఱ పెట్టగా అతడు వారిని విడిపించును. దీనులను నిరాధారులను అతడు విడిపించును."
కీర్తనలు 72:12.

ప్రియమైన దేవుని పిల్లలారా !

మనందరికి తెలిసినట్లు గత మాసము, చెన్నై, ట్యూట్‌కొరిన్, టన్‌కాశి, మరియు నదీ తీరాన వున్న తమిరాబారణి, నివసించుచున్న వారికి వర్షము మరియు గాలి వలన ఎంతో నష్టము కలిగింది. మనందరికి తెలుసు అంత్య దినాలలో ఈ విధమైన ప్రకృతి వైపరిత్యాలు జరుగుతాయని, ఒక్క దినమే 199 సెంటీమీటర్ల వర్షము కురిసింది. ఇంత తీవ్రమైన వర్షము నుండి వారు ఎలాగు తప్పించుకోగలరు. ఒక్కసారి ఆలోచించండి.

ట్యూట్‌కొరిన్ ప్రాంతములో చిన్న యిల్లు మొదలుకొని పెద్ద కంపెనీలవరకు వరదలకు కొట్టుకొని పోయాయి. నిత్యావసరవస్తువులు మరియు పశువులు, ఉపయోగించుకొనే ప్రతి వస్తువు కొట్టుకొని పోయాయి.

అక్కడ వున్న మన సహోదరులు మరియు సహోదరీలు 5 దినములు భోజనము నీళ్ళు లేకుండ నీటిలోనే వుండి పోయారు. దక్షిణ తమిళనాడు, చెన్నై, తీవ్రంగా నష్టపోయాయని మనందరికి తెలుసిన విషయమే. ఊహించని విధంగా శ్రమలో చిక్కుబడిన వీరికి మనము సహాయము చేయ్యాలి.

మన యస్.జే.సేవ్స్ ట్రస్టు ద్వారా 18 రకములవంట పాత్రలు, దుప్పట్లు, సౌరిస్‌పురంలో మరియు ట్యూట్‌కొరిన్ లో వున్న 100 కుటుంబాలకు పంచిపెట్టటం జరిగింది. వారి అవసరాలు విస్తారమైనవి, మనము చేసిన సహాయము కొంత మాత్రమే. ఈ కార్యక్రమానికి సహాము చేసిన సహోదరుడు. మ్యాత్యూస్ గారికి కృతజ్ఞతలు తెలుపు కొనుచున్నాను.

ఇట్టి విపత్తు మరొక సారి సంభవించకుండ మనమందరము దేవునిని ప్రార్థించాలి. అదే విధంగా ఆ ప్రాంతవాసులైన సహో. ఆంతోని గారు, మరియు సహో. బాలా గారు, మాకు ఎంతో సహాయము చేశారు, వారికి కూడ వందనములు తెలియచేసికొనుచున్నాను.

ఇట్టి మంచి కార్యక్రమాలు ఇంకా చేస్తూ ముందుకు వెళ్ళాము. అట్టి మనస్సు ప్రభువు మనకు దయచేయును గాక ! దేవునికే మహిమకలుగును గాక !

# తూత్‌కొడి వరద భాదితులకు యస్.జే.ట్రస్ట ద్వారా సహాయం చేయుట


















SJ SAVE
Flood



# యస్.జే.యస్.టి. ఆసుపత్రి సేవలు



ప్రభువైన యేసు లూకా సువార్త **16:19-31** వరకు పేదవాడైన లాజరును గురించి చక్కగా వివరించారు. ఈ దినాలలో నానావిధములైన సమస్యలవల్ల ప్రజలు తమ ఎదుట నున్న బీదలైన వారికి సహాయము చేయటం మరచిపోతున్నారు. అంతే కాదు ప్రభువు మన కష్టసమయాలలో చేసిన అనేక మేళ్ళను కూడ మరచిజీవిస్తున్నాము. కానీ మనము ఆవిధంగా వుండరాదు. మనము అలసిపోయి, ఇతరులకు సహాయము చేయటం మరచిపో కూడదు. **( గలతి 6:9; రోమా 2:10; 2.థెస్సలోనిక 3:13 )**

మనము సంతోషములో వుంటూ ఇతరులను కూడ సంతోషరచాలి. మన మనస్సులో ఇతరులపట్ల భారము కలిగియుండాలి. ఇది చేసినప్పుడు ప్రభువు అనేకులను దారిద్రము నుండి వ్యాధి నుండి లేమి నుండి మనద్వారా విడుదలకలుగచేస్తారు.

ఇంత వరకు వైద్య రంగములో ముందుకు వెళ్ళుటకు సహాయము చేసిన మీ అందరికి కృతజ్ఞతలు తెలియచేసికొను చున్నాను. ప్రభువు మిమ్మును దీవించును గాక !

దయచేసి, మన ఆసుపత్రి పరిచర్యలో పనిచేస్తున్న డాక్టర్ల కొరకు, నర్సులకొరకు, **X-RAY** విభాగములో పనిచేస్తున్న వారందరి కొరకు ప్రార్థించండి. ఈ సంవత్సరము ఆసుపత్రిలో త్వరితగతిని ఆపరేషన్ థియేటర్, అత్యవసర గదులు, మరియు రోగులకొరకైన గదులు కట్టవలసియున్నది. నర్సులకు మరియు డాక్టర్లకు కావలసిన గదులు ఏర్పాటుచేయవలసి యున్నది. ఇందుకొరకు **25,000** చదరపు అడుగులస్థలము కావలెను, కొన్ని లక్షలరూపాయలు అవసరమైయున్నది. కాబట్టి ఈవిషయమై ప్రార్థించండి.

సమీపములో జీవిస్తువున్న గ్రామీణ ప్రజలకొరకు మన ఆసుపత్రి కట్టబడింది, మరియు మనము ఇచ్చే మందులు చాలా తక్కువ ధరలకు ఇస్తున్నాము కనుక వస్తున్న ఆదాయము మరియు ఖర్చులు సమానంగా వున్నాయి. లాభకరంగా లేవు. అనేక సార్లు ఆసుపత్రి యొక్క అవసరతలు అన్ని మన పాలిభాగస్తులైన సహోదరులు మరియు సహోదరిలు ధారాళముగా ఇచ్చుట వలన తీర్చబడుతున్నవి. కావునా ఆసుపత్రి సేవ ఒడుదుడుకులు లేకుండ కొనసాగుట కొరకు ప్రార్థించండి. సహాయపడండి. **( మత్తయి 25:33-40 )**

గమనిక :- మీ అందరి ప్రార్థనలవలన, మరియు విశ్వాసము ద్వారా యస్.జే.యస్.టి. ఆసుపత్రి సేవలు కొనసాగుతున్నాయి. (సామెతలు 19:7; 28:27; 22:9.) పై వాక్యములప్రకారము మనము ఇతరులకష్టములను అర్థము చేసికో గలిగినప్పుడు మనము వారికి సహాయపడగలము, అప్పుడు ప్రభువు మనయొక్క కష్టములను మరియు ధీర్ఘకాలిక వ్యాధులను తొలగిస్తారు.

**పేదలసంక్షేమము కొరకు మరియు దిక్కులేని వారి సంక్షేమము కొరకు క్రింది బ్యాంకు నంబరుకు మీ విరాళములను పంపవచ్చును.**

*Bank A/c. Name : S J SAVES TRUST*
*Account No. 019150310875369*
*Bank Name : Tamilnadu Mercantile Bank*
*Branch : Palakarai, Trichy*
*IFSC Code : TMBL 0000019*
*A/c Type : Current*

**పేదలవైద్య సేవ కొరకు మరియు దిక్కులేని వారి వైద్య సేవ కొరకు క్రింది బ్యాంకు నంబర్ కు మీ విరాళములను పంప వచ్చును.**

*Bank A/c. Name : S J SAVES TRUST*
*Account No. 36477148891*
*Bank Name : State Bank of India*
*Branch : Cantonment, Trichy Main Branch*
*IFSC Code : SBIN 0000930*
*A/c Type : Current*

( As per IT Act, Sec. 80 G, Tax Exemption can be availed. )









**TAMIL WHATSAPP NO. + 91 95004 87059**

రండి పాల్గొనండి ఆశీర్వాదములు పొందండి

# తిరుచ్చి కుటుంబ ఆశీర్వాద కూడిక.

## తేదీ: 2024 మే : 25 వ తేదీ. (శని వారము)

**సమయం: ఉ॥ 9:30 నుండి మ॥ 2:00 వరకు**



**దైవ సందేశము అందించు వారు:**

**డా॥ ఆనంద స్థిరా గారు మరియు వారి కుటుంబ సభ్యులు**

**స్థలము:**

**Ministry of Jesus Prayer Centre,**
**10th Cross Street West Extension,**
**Thillai Nagar, Trichy 18.**

**సంప్రదించండి : 0431 - 2741925, 99445 36343**



# ‘ ప్రేమామయుని పరిచర్య ’ లో 20 సం॥లుగా పాలిభాగస్తురాలిగా వున్న సహోదరి కుటుంబములో ప్రభువు చేసిన విస్తారమైన అద్భుతములు.

ఏసుక్రీసును ఎరుగని కుటుంబములో మేము పుట్టాము, పెరిగాము. చేతుబడి కార్యములవలన మేము ఎంతో ఇబ్బందులకు గురియైనాము. ఒక సహోదరి ద్వారా మేము ప్రభువైన క్రీస్తును తెలుసుకొన్నాము.

## చేతుబడి ఆనే బంధకములనుండి విడుదలకలిగింది.

20 సం॥లక్రితము డా॥ఆనందస్థిరా అయ్యగారు కుంభకోణంలో వున్న ఒక చర్చికి వచ్చి కూడికలు నిర్వహించారు. ప్రార్థన సమయములో ప్రభువు మీకున్న చేతుబడి కట్లన్నింటి నుండి విడుదలచేస్తున్నారు అని చెప్పారు. మా విరోధులు చేసిన చెతుబడులన్నింటి నుండి పూర్తిగా విడుదలనిచ్చారు, నెమ్మదినిచ్చారు. అప్పటి నుండి మేము ‘ ప్రేమామయిని పరిచర్య’ పాలిభాగస్తులుగా వున్నాము.

## కరెంటు కనెక్షన్ ఇవ్వబడింది.

మేము ఏసుక్రీస్తును నమ్మినందువలన మా ఊరు వారందరు, మాకు వ్యతిరేకంగా లేచి అనేక సమస్యలు కలిగించారు. మా ఇల్లు ఒక తోటలో వున్నందువల100 మంది మాకు వ్యతిరేకంగా ఆర్.ఐ. కి పిర్యాదు చేశారు. అదే సమయములో ‘ ప్రేమామయిని పరిచర్య ’ వచ్చి అయ్యగారికి ఈ విషయం తెలియచేసి ప్రార్థించమని కోరాను. అయ్యగారు ప్రార్థన చేశారు, ప్రభువు కనికరించారు. మా యింటికి కరెంటు వచ్చింది. దేవునికి స్తోత్రాలు, అనేక ఆటంకాలను తొలగించి ప్రభువు కరెంటు ఇచ్చారు.

## తమ్ముని చదువులో జయమునిచ్చారు.

నేను చదువుకోనందు వల్ల, నా తమ్ముడు చదువుకోవాలని నేను నా దగ్గర పెంచుకొన్నాను. నేను ప్రతిసారి ‘ ప్రేమామయుని పరిచర్య ’ కూడికలకు వెళ్ళినప్పుడు నా తమ్ముని చదువు విషయమై ప్రార్థించమని కోరేదాన్ని. ప్రార్థన విన్నపములలో ఒక అంశముగా తమ్ముని చదువు గురించి వ్రాసేదాన్ని. అయ్యగారు ప్రార్థించారు, నా తమ్ముడు పిహచ్.డి పూర్తి చేశాడు. రక్షింపబడ్డాడు, ఆత్మను పొందుకొన్నాడు. ఇది కేవలము దేవుని దయ మరియు దేవుని కృప మాత్రమే.

## నా తండ్రి మరణ బందకములనుండి విడిపించబడ్డాడు.

గత సంవత్సరము నా తండ్రి మరణపడకమీద వున్నారు, ఆయన చనిపోతారని సమాధిపెట్టె కూడ చేయించారు. ఇట్టి సమయములో నేను తిరుచ్చిలో జరుగుతున్న కూడికకు వెళ్ళి డా॥ జేన్ జాషువా గారికి నా తండ్రి పరిస్థితిని వివరించి ప్రార్థించమని కోరాను. వారు ఎంతో శ్రద్ధగా నా తండ్రి కొరకు ప్రార్థించి, “ప్రభువు నీ తండ్రి గురించి శ్రద్ధతీసుకొంటారు, నీవు దిగులుపడవద్దు,ఆయన లేచి నడుస్తారు,” అని చెప్పారు. నా తండ్రికి స్వస్థత కలిగితే సాక్ష్యమిస్తానని, అదే సమయములో నేను కూడ మ్రొక్కుబడి చేసుకొన్నాను.

మరుసటి దినమే నా తండ్రి లేచి నడువటం జరిగింది. ఇప్పుడు ఆయన ఆరోగ్యంగా వున్నారు. ఇప్పటికి క్రమం తప్పకుండ ప్రేమామయుని పరిచర్య కూడికలకు వెళ్తూవుంటాను, అమ్మగారు మరియు అయ్యగారు నన్ను చూచి సొంత కుమార్తె వలే చేర్చుకొని నా కొరకు ప్రార్థిస్తారు. మేము ప్రభువైన ఏసుక్రీస్తు కొరకు సాక్ష్యులముగా ఎంతో ఉత్సాహముగా జీవించుచున్నాము.

ప్రభువు మా కుటుంబానికి చేసిన అనేక మేలులను బట్టి నిండు హృదయముతో స్తుతించుచున్నాము, మా కొరకు ప్రార్థిస్తున్న డా॥ ఆనందస్థిరా అయ్యగారికి వారి కుటుంబానికి మా హృదయపూర్వక వందనములు తెలియజేసుకొంటున్నాము.

– శ్రీమతి. లలిత మేరి. తంజోరి.